ప్రజారోగ్యమే సీఎం లక్ష్యం

● నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు



దెంకాడ: పెదతాడివాడలో రోగులకు మందులు అందజేస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, తదితరులు

దెంకాడ: ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి లక్ష్యమని.. ఈ నేపథ్యంలోనే జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు నిర్వహిస్తున్నారని నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని పెద తాడివాడలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే అప్పలనాయుడు ప్రజలకు అందిస్తున్న వైద్యసేవలను పరిశీలించారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు మాట్లాడుతూ, రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ప్రజలకు మేలు చేసే ఎన్నో కార్యక్రమాలు అమలు చేశారన్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితిని సమర్థవంతంగా ఎదుర్కొని, ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు, వైస్ ఎంపీపీ పిన్నింటి తమ్మునాయుడు, వైఎస్సార్‌సీపీ మండల యువజన విభాగం అధ్యక్షుడు కరుమజ్జి త్రినాథరావు, ఎంపీటీసీ సభ్యులు గాదిపల్లి రమేష్, పొంతపల్లి జగన్నాథం, మాజీ ఉపసర్పంచ్ బుగత రమణ, జేసీఎస్ కన్వీనర్ సారిక గౌరి, తహసీల్దార్ పి.ఆదిలక్ష్మి, పీహెచ్‌సీ డాక్టర్ పావని, పలు విభాగాల డాక్టర్లు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు నాణ్యమైన వైద్యం

విజయనగరం రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ తీసుకువచ్చిన 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమంతో పేదలకు ఇంటి వద్దనే నాణ్యమైన వైద్యసేవలు అందుతున్నాయని ఎంపీపీ మామిడి అప్పలనాయుడు అన్నారు. మండలంలోని ద్వారపూడిలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరం వద్ద ఏర్పాటు చేసిన మందులను పరిశీలించి వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోష్టికాహారంపై అవగాహన కల్పిస్తూ ఏర్పాటు చేసిన స్టాళ్లను



విజయనగరం రూరల్: వైద్య శిబిరం వద్ద ఏర్పాటు చేసిన మందులను పరిశీలిస్తున్న ఎంపీపీ అప్పలనాయుడు

పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజల సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో ఉచిత వైద్య సేవలు అందించడంతో పాటు 162 రకాల మందులను అందిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దార్ కోరాడ శ్రీనివాసరావు, సర్పంచ్ వై.ఆదిలక్ష్మి, ఏఎంసీ మాజీ చైర్మన్ ఎస్.శ్రీనివాసరావు, ఈఓపీఆర్డీ తిరుపతినాయుడు, రాకోడు పీహెచ్‌సీ వైద్యాధికారి ఎం.జగదీష్, డాక్టర్ శ్రావణి, వైద్యులు, వైద్య సిబ్బంది, మండల శాఖ అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యసేవలు

పూసపాటిరేగ: జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజలకు



పూసపాటిరేగ: వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ట్రైనీ కలెక్టర్ సాహిదిత్ వెంకట్ త్రివినాగ్

మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయని ట్రైనీ కలెక్టర్ బి. సాహిదిత్ వెంకట్ త్రివినాగ్ అన్నారు. మండలంలోని చౌడువాడ సచివాలయంలో పరిధిలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. వివిధ రుగ్మతలతో బాధపడుతున్న 385 మంది పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజలు ఆరోగ్యానికి రక్షణగా నిలుస్తోందన్నారు. గ్రామాలలో నిర్వహిస్తున్న వైద్యశిబిరాలకు విశేష స్పందన లభిస్తోందని చెప్పారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ మహంతి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ ఎస్. సత్యనారాయణరాజు, ప్రజాప్రతినిధులు మహంతి జనార్దనరావు, కొయ్య ఎల్లన్నరెడ్డి, రామస్వామి, సన్యాసిరావు, తహసీల్దార్ ఇ.భాస్కరరావు, ఎంపీడీఓ ఎం. రాధిక, ఈఓపీఆర్‌డీ శ్రీనివాసరావు, వైద్యాధికారులు రాజేష్‌వర్మ, కె. త్రినాథరావు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ హయాంలోనే అభివృద్ధి

● డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి



16వ డివిజన్‌లో రూ.40 లక్షలతో సామాజిక భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విజయనగరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని స్థానిక ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. నగరంలోని 16వ డివిజన్ కొణిసివీధి మజపతి రాళ్ల ప్రాంతంలో రూ.40 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సామాజిక భవనానికి కోలగట్ల వీరభద్రస్వామి శంకుస్థాపన చేసి నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానికులు కొందరు మరుగుదొడ్ల సమస్యను ఆయన దృష్టికి తీసుకురాగా.. వెంటనే ఎనిమిది మరుగుదొడ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని అక్కడ ఉన్న ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా నగరంలోని 38, 39 డివిజన్ ప్రాంతాలలో రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన రోడ్లను కోలగట్ల ప్రారంభించారు. 38వ డివిజన్ ఉడాకాలనీ ఫేజ్-3 శివాలయం ప్రాంతంలో రూ. 22 లక్షలతో నిర్మించిన రోడ్డును.. 39వ డివిజన్ గౌతమీపార్క్ సమీపంలో రూ.18 లక్షలతో నిర్మించిన రోడ్డులను ప్రారంభించి ప్రజావినియోగంలోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ లయా యాదవ్ మాట్లాడుతూ.. డివిజన్ పర్యటనలు, గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు తెలియజేసిన సమస్యలను ఎమ్మెల్యే కోలగట్ల పరిష్కరించడం గొప్ప విషయమన్నారు. రూ.40 లక్షలతో మజపతిరాళ్ల ప్రాంతంలో సామాజిక భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. కార్పొరేటర్లు తొగురోతు సంధ్యారాణి, వింత ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ, నిర్లక్ష్యానికి గురైన శివారు కాలనీలో సైతం డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి పనులను ముమ్మరం చేస్తున్నారన్నారు. ఒక్కో డివిజన్ పరిధిలో సుమారు రూ.2 కోట్ల మేర అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించారని గుర్తు చేశారు. ఆయా కార్యక్రమాల్లో నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, కార్పొరేటర్ గుజ్జల నారాయణరావు, వైఎస్సార్‌సీపీ జోనల్ ఇన్‌చార్జ్ డాక్టర్ వీఎస్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

యువతగా అండగా ప్రభుత్వం

● వైఎస్సార్‌సీపీ యువజన విభాగం నాయకుడు ఈశ్వర్ కౌశిక్



మాట్లాడుతున్న యువజన విభాగం నాయకుడు ఈశ్వర్ కౌశిక్

విజయనగరం: విద్యార్థులు, యువతకు అండగా ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందని వైఎస్సార్‌సీపీ యువజన విభాగం నాయకుడు, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు జి.ఈశ్వర్‌కౌశిక్ అన్నారు. విజయనగరం నియోజకవర్గంలో స్థానిక శాసన సభ్యుడు కోలగట్ల వీరభద్రస్వామి యువతకు ప్రత్యేక ప్రాధాన్యమిస్తున్నారని గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో మనమంతా వారికి అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. నగరంలోని 9, 10 డివిజన్లలో విద్యార్థి, యువజన విభాగాలతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువత చేతిలోనే దేశ భవిష్యత్ ఉందన్నారు. మన కోసం ఆలోచించే నాయకులను ఎన్నుకున్నప్పుడే ఉత్తమ సమాజం సాధ్యమవుతుందన్నారు. నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తున్న కోలగట్ల వీరభద్రస్వామి నాయకులకు మనందరం అండగా ఉండాలని సూచించారు. మన జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఎమ్మెల్యే కోలగట్లకు, ముఖ్యమంత్రి జగనన్నను మరోసారి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాల్లో ఆయా డివిజన్ కార్పొరేటర్లు, విద్యార్థి, యువజన విభాగం నాయకులు పాల్గొన్నారు.

ఉచిత విద్య, వైద్యంతోనే సమానత్వం

● విజయనగరం ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి



కార్యక్రమంలో మాట్లాడుతున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం: ఉచిత విద్య, వైద్యంతోనే సమానత్వం ఏర్పడుతుందని.. పేద, ధనిక అనే అంతరాలు తొలగిపోతాయని విజయనగరం ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అభిప్రాయపడ్డారు. అందుకనుగుణంగానే రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఆలోచనలు సాగుతున్నాయని చెప్పారు. పేద వర్గాలందరికీ ఉచిత విద్య, వైద్యం అందిస్తున్న ప్రభుత్వం తమదన్నారు. రోటరీ – లీడ్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక సుజాత కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన విద్యాభేరి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత భరత మాత, స్వామి వివేకానంద, అబ్దుల్ కలాం చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అలాగే జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోలగట్ల మాట్లాడుతూ... విద్యతో పాటు చిన్ననాటి నుంచే ఉన్నత విలువలు అందించాలన్న సదుద్దేశంతో దేశంలో ఎన్నో సంవత్సరాలుగా లీడ్ ఇండియా సేవలు అందిస్తోందని గుర్తు చేశారు. చదువుతో పాటు క్రమశిక్షణ, ఒక లక్ష్యం ఏర్పరిస్తే పిల్లలు భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారన్న ఉద్దేశంతో సంస్థ ఫౌండర్ డాక్టర్ సుదర్శన ఆచార్య వివిధ కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. విజయనగరంలోనూ సంస్థ సేవలు అందించడం ఆనందంగా ఉందన్నారు. అందరిలోనూ ఇటువంటి ఆలోచన రావాలన్నారు. ఎమ్మెల్యేగా చేయాలన్న సంకల్పం తనను నిరంతరం శ్రమించేలా చేసిందని చెప్పారు. తాను 63 ఏళ్ల వయసులో నీటి మీద తేలియాడే ఆసనం నేర్చుకొని, గంటపాటు ప్రదర్శన ఇచ్చానని చెబుతూ విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపారు. ఇక్కడ నేర్చుకున్న అంశాలను ఆచరణలో పెడుతూ జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. పలువురు విద్యార్థులు తమ అనుభవాలను పంచుకున్నారు. అనంతరం నిర్వాహకులు కోలగట్లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో లీడ్ ఇండియా ఫౌండర్ డాక్టర్ ఎంబీ సుదర్శన ఆచార్య, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు జి.ఈశ్వర్‌కౌశిక్, ఎస్ఎస్ రెడ్డి, సీతా, డాక్టర్ వెంకటేశ్వరరావు, సుబ్బరాజు, సూర్యలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

పోడు పట్టాల సమస్య పరిష్కరించండి

● కొండకరకాం గ్రామ గిరిజనుల వినతి



వినతిపత్రం అందుకుంటున్న ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డీవీజీ శంకరరావు

విజయనగరం అర్బన్: పోడు వ్యవసాయాన్ని నమ్ముకొని బతుకున్న దాదాపు 200 గిరిజన కుటుంబాల పోడు భూమి పట్టాల సమస్యను పరిష్కారించాలని కొండకరకాం, దేవునికనపాక గ్రామానికి చెందిన గిరిజనులు డిమాండ్ చేశారు. ఈ మేరకు పలువురు గిరిజనలు ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డీవీజీ శంకరరావుని ఆయన గృహంలో బుధవారం కలసి వినతిపత్రం అందజేశారు. ఎస్టీ కులస్తుల డీ పట్టా భూములను జగనన్న ఇళ్ల స్థలం నిమిత్తం తీసుకొని సుమారు మూడు సంవత్సరాలు అవుతోందని.. వారికి ఇప్పటికీ ఎటువంటి నష్ట పరిహారం అందలేదని తెలిపారు. సమస్యను పరిష్కరించాలని కోరుతూ పలుమార్లు అధికారులను కలిసి వినతిపత్రాలు అందజేసినా ఫలితం లేదన్నారు. అనంతరం చైర్మన్ స్పందిస్తూ పోడు భూముల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు.

ఆర్‌ఓఆర్‌తో భూ వివాదాలు పరిష్కారం

● ట్రైనీ కలెక్టర్ సాహిదిత్ వెంకట్ త్రివినాగ్



మాట్లాడుతున్న ట్రైనీ కలెక్టర్ సాహిదిత్ వెంకట్ త్రివినాగ్

పూసపాటిరేగ: భూ సమస్యలుంటే ఆర్‌ఓఆర్‌కి దరఖాస్తు చేస్తే వెంటనే పరిష్కారమవుతాయని ట్రైనీ కలెక్టర్ సాహిదిత్ వెంకట్‌త్రివినాగ్ అన్నారు. మండలంలోని కొప్పెర్ల రెవెన్యూకి చెందిన భూములపై వచ్చిన ఫిర్యాదుపై బుధవారం విచారణ చేపట్టారు. కొప్పెర్లకు చెందిన పైడి శారద, కామిశెట్టి అప్పలనారాయణ స్పందనలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు క్షేత్రస్థాయిలో విచారణ చేశారు. కొప్పెర్ల రెవెన్యూ పరిధిలో 51 సెంట్లు జిరాయితీ భూమిని ఆకిరి ప్రసాదరావు కొలుకు తీసుకొని వాటిలో 43 సెంట్ల భూమిని తన పేరిటి ఆన్‌లైన్ చేసుకున్నారని పైడి శారద కుటుంబ సభ్యులు ఆరోపించారు. అయితే గ్రామపురోణి ద్వారా దఖలు పడినందున 43 సెంట్ల భూమి తమ పేరిట భూములు ఆన్‌లైన్‌లోకి వచ్చాయని ప్రసాదరావు తెలిపాడు. ఇరువురి వాదనలు విన్న ట్రైనీ సబ్ కలెక్టర్ ఆర్‌ఓఆర్‌కి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆయనతో పాటు డిప్యూటీ తహసీల్దార్ పి. లావణ్య, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మాధురి, వీఆర్‌ఓలు శ్రీను, రవి, తదితరులు ఉన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం రేపు

విజయనగరం: నగరంలోని పూల్‌బాగ్ కాలనీలో ఉన్న 33 కేవీ సబ్‌స్టేషన్ నుంచి బాబామెట్ట డబల్ కాలనీకి వెళ్లే సబ్‌స్టేషన్ వరకు 33 కేవీ లైన్ మెయింటినెన్స్ పనుల్లో భాగంగా నగరంలోని పలు ప్రాంతాలకు శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖాధికారులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బాబామెట్ట, నల్లచెరువు సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న డబుల్‌కాలనీ, బాబామెట్ట దర్గా ఏరియా, నల్లచెరువు ఏరియా, రింగ్‌రోడ్డు ఏరియా, ద్వారకానగర్ 8వ లైన్, బొందులగూడెం, కాటవీధి, అశోక్‌నగర్, బొంగవీధి, భగవతినగర్, పూల్‌బాగ్ కాలనీ ప్రాంతాల్లో ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరా నిలిపివేస్తామని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

విద్యుత్ కోతలు నివారించాలి

నెల్లిమర్ల: నగర పంచాయతీ, గ్రామాల్లో అమలు చేస్తున్న అప్రకటిత విద్యుత్ కోతలను నివారించాలని సీఐటీయూ నాయకుడు కిల్లంపల్లి రామారావు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, విద్యుత్ అధికారులు అప్రకటిత విద్యుత్ కోతలు అమలు చేయడం దారుణమన్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో విద్యుత్ కోతలు అమలు చేసి వృద్ధులు, చిన్న పిల్లలు, రోగులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ధ్వజమెత్తారు.

రామతీర్థంలో ప్రత్యేక పూజలు



పట్టు పవిత్రాల అలంకరణలో సీతారామచంద్రస్వామి

నెల్లిమర్ల రూరల్: సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం సీతారామస్వామి దేవస్థానంలో రామస్వామి పవిత్రోత్సవాల్లో భాగంగా బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజామున ప్రాతః కాలార్చన, బాలభోగం నిర్వహించిన తర్వాత ఉత్సవమూర్తుల వద్ద విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, అష్టకలశ ఆరాధన, తదితర, కార్యక్రమాలను జరిపించారు. శ్రీరామచంద్ర స్వామికి వివిధ నదీ జలాలతో పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం యాగశాలలో ప్రాయశ్చిత్త హోమాలు చేపట్టి.. శ్రీరంగం నుంచి తీసుకొచ్చిన పట్టుదారాలతో తయారైన పవిత్రాలతో ప్రదక్షిణలు చేసి, అనంతరం శ్రీరామచంద్రస్వామి ధృవమూర్తులకు అలంకరించారు. తర్వాత స్వామికి మహానివేదన, మంగళాశాసనం కార్యక్రమాలను వైదిక సిబ్బంది నిర్వహించారు. కార్యక్రమంలో ఈఓ బీహెచ్‌బీఎస్ఎన్ కిశోర్ కుమార్, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

డిక్కీలో నగదు మాయం

విజయనగరం క్రైమ్: ద్విచక్ర వాహనం డిక్కీలో పెట్టిన నగదు మాయం కావడంపై బాధితుడు వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే... కొత్తపేటకు చెందిన చింతపల్లి శ్రీనివాసరావు స్క్రాప్ వ్యాపారం చేస్తున్నాడు. మార్కెట్‌లో కర్రల యజమానికి అడ్వాన్స్ ఇవ్వడానికి వచ్చిన ఆయన అతనివద్దనున్న రూ. 2.50 లక్షల నగదును బైక్ డిక్కీలో పెట్టి.. కర్రల యజమాని వద్దకు వెళ్లాడు. తిరిగి వచ్చేసరికి డిక్కీలో నగదు లేకపోవడంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఎస్సై వి. అశోక్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు జగనన్న ఆరోగ్య సురక్ష

భోగాపురం: మండలంలోని కవులవాడలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ అప్పలనాయుడు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం వరకు నిర్వహించనున్న ఆరోగ్య శిబిరంలో ప్రజలకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

సంక్షిప్తంగా..

ఒకరి అరెస్ట్

విజయనగరం క్రైమ్: అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు విజయనగరం ఎస్ఈబీ-2 సీఐ రామచంద్రకుమార్ బుధవారం తెలిపారు. డెంకాడ మండల గ్రామ సరిహద్దుల్లో తనిఖీలు చేపడుతుండగా.. ఐదు మద్యం సీసాలతో ఒకరు పట్టుబడినట్లు చెప్పారు. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

బాల్య వివాహాలు సాంఘిక దురాచారం..

నెల్లిమర్ల: బాల్యవివాహాలు సాంఘిక దురాచారమని, వాటిని నిరోధించడానికి అందరం సమష్టిగా పోరాటం చేయాలని కేజీబీవీ ప్రిన్సిపాల్ డి. ఉమ అన్నారు. అంతర్జాతీయ బాలల దినోత్సవాన్ని బుధవారం స్థానిక కేజీబీవీలో నిర్వహించారు. కార్యక్రమంలో కొండవెలగాడ ఐసీడీఎస్ సెక్టార్ సూపర్‌వైజర్ బి. శారద, సీహెచ్ నారాయణమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టాన్ని వినియోగించుకోవాలి

విజయనగరం ఫోర్ట్: సమాచార హక్కు చట్టాన్ని వినియోగించుకోవాలని ఆర్‌టీఐ సమన్వయకర్త చదలవాడ ప్రసాద్ అన్నారు. బుధవారం స్థానిక ఏపీఎంబీపీ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం 18వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడుతూ, సామాన్యుడికి సమాచార హక్కు చట్టం వజ్రాయుధం లాంటిదని తెలిపారు. అవినీతి నిర్మూలనకు ఇది ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఏపీఎంబీపీ పీడీ లక్ష్మీనారాయణ, వెంకటరాజు, తదితరులు పాల్గొన్నారు.

నేడు గుషిణిలో ఆరోగ్య సురక్ష శిబిరం

నెల్లిమర్ల రూరల్: మండలంలోని గుషిణి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష ప్రత్యేక వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రామారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు శిబిరం ప్రారంభమవుతుందని.. ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడుతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు హాజరవుతారని పేర్కొన్నారు. మండల స్థాయి అధికారులతో పాటు వైద్యారోగ్య సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

నేడు రాములోరి పట్టాభిషేకం

నెల్లిమర్ల రూరల్: సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం సీతారామస్వామి దేవస్థానంలో శ్రీరామపట్టాభిషేక మహోత్సవాన్ని గురువారం నిర్వహించనున్నట్లు దేవస్థాన ఈఓ కిషోర్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వామివారి పవిత్రోత్సవాలను పురస్కరించుకొని ఉదయం 10 గంటల నుంచి పారాయణాలు, జపాలు, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మధ్యాహ్నం 12 గంటలకు శ్రీరామచంద్రస్వామికి శాంతి కల్యాణం జరిపించి పట్టాభిషేక మహోత్సవం నిర్వహించనున్నామని తెలిపారు. భక్తులు హాజరుకావాలని కోరారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన తప్పనిసరి

విజయనగరం టౌన్: అగ్నిప్రమాదాలపై విద్యార్థులు, ఉపాధ్యాయులు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి వి.సోమేశ్వరరావు తెలిపారు. ఫైర్ సర్వీసెస్ డీజీ ఆదేశాల మేరకు జిల్లాలో ఉన్న పరిశ్రమలు, బహుళ అంతస్తులు, గృహ సముదాయాలు, ఆస్పత్రులు, విద్యాసంస్థలలో అగ్నిప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా డెంకాడ మండలం రఘుమండలో ఉన్న అమరావతి పాఠశాలలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో అగ్నిమాపక, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

పుష్పాలంకరణలో శ్రీనివాసుడు

విజయనగరం టౌన్: భాద్రపద బహుళ ద్వాదశిని పురస్కరించుకుని స్థానిక టీటీడీ కల్యాణ మంటపం ఆవరణలో కొలువైన శ్రీనివాసుడు పుష్పాలంకరణలో భక్తులకు బుధవారం దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకుడు పీవీ.నరసింహాచార్యుల ఆధ్వర్యంలో స్వామివారికి వేకువజామునుంచి పంచామృతాలతో అభిషేకాలు, అర్చనలు చేశారు.

మరో సైబర్ మోసం..

● నమ్మించి లక్షలు దోచేసిన వైనం

విజయనగరం క్రైమ్: ఓ అపరిచిత వ్యక్తి ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమైన మహిళను నమ్మించి లక్షల రూపాయలు గుంజేశాడు. దీనికి సంబంధించి వన్‌టౌన్ పోలీసులు బుధవారం అందించిన వివరాలిలా ఉన్నాయి. తన తల్లికి ఆరోగ్యం బాలేదని, ఆస్పత్రిలో ట్రీట్‌మెంట్ ఇప్పిస్తున్నామని తనకు ఇన్‌స్టాగామ్‌లో పరిచయమైన విజయనగరానికి చెందిన ఓ మహిళను నమ్మబలికాడు. తనకు నగదు అవసరమని చెప్పి బాధితురాలితో పాటు ఆమె బంధువుల నుంచి కూడా సుమారు 6.79 లక్షల రూపాయలు గూగుల్ పే ద్వారా పలు సందర్భాల్లో తీసుకున్నాడు. బ్యాంక్ నుంచి ఇన్సూరెన్స్ డబ్బులు రాగానే ఇచ్చేస్తానని నమ్మబలికి.. ముఖం చాటేశాడు. దీంతో మోసపోయినట్లు భావించిన బాధిత మహిళ వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. ఎస్సై భాస్కరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

క్లుప్తంగా

అభినందనలు



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

భోగాపురం: ఈనెల 7వ తేదీ నుంచి 9 వరకు కడప జిల్లా మైదుకూరులో జరిగిన 67వ రాష్ట్ర స్థాయి అండర్ – 17 వాలీబాల్ పోటీల విభాగంలో విజయనగరం జిల్లా జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ పోటీల్లో మండలంలోని రామచంద్రపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు గాబు నవదీప్.. మహిళల విభాగంలో పల్ల లక్ష్మి పాల్గొని విశేష ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు వై. విజయలక్ష్మి, పీడీ కె. రమణ, ఉపాధ్యాయులు పాఠశాల ఆవరణలో విద్యార్థులను అభినందించారు.

ప్రతి వాహనాన్నీ తనిఖీ చేయాలి

● మెరైన్ సీఐ వైకుంఠరావు



సిబ్బందితో మాట్లాడుతున్న మెరైన్ సీఐ వైకుంఠరావు

భోగాపురం: సముద్ర తీరం నుంచి జాతీయ రహదారిపైకి వచ్చే ప్రతి వాహనాన్నీ క్షుణ్ణంగా తనిఖీ చేయాలని మెరైన్ సీఐ వైకుంఠరావు సిబ్బందికి సూచించారు. భోగాపురం గ్రామం ముక్కాం జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును ఆయన బుధవారం పరిశీలించారు. తీరం నుంచి జాతీయ రహదారిపైకి వచ్చే వాహనాలతో పాటు అపరిచిత వ్యక్తులను నిశితంగా తనిఖీ చేయలన్నారు. ఆధార్ కార్డులను పరిశీలించి ఎక్కడి నుంచి ఎక్కడికి వెళ్తున్నారనే సమాచారాన్ని అడిగి తెలుసుకోవాలని సూచించారు. సీఐ వెంకటేశ్వరరావు, ఎస్సైలు పి. రమేష్, కృష్ణమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

నగరాభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే కోలగట్ల

విజయనగరం: ప్రజలు ఇచ్చిన అవకాశంతోనే నగరాభివృద్ధికి కృషి చేస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. 31వ డివిజన్‌లో ఏర్పాటు చేసిన సింహాద్రి నగర్ పార్కును బుధవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ, సింహాద్రినగర్ పార్కును ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ప్రజలిచ్చిన అవకాశంతో నగరాన్ని అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ఇప్పటికే నగరంలోని వివిధ పార్కులను అభివృద్ధి చేశామన్నారు. మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. సమావేశం అనంతరం పార్కు అభివృద్ధి కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను సత్కరించారు. కార్యక్రమంలో జోనల్ ఇన్‌చార్జ్ కోలగట్ల కృష్ణారావు, రెడ్డి గురుమూర్తి, స్థానిక కార్పొరేటర్ ఎన్ని లక్ష్మణరావు, అసోసియేషన్ అధ్యక్షుడు రాజు, తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలి..

విజయనగరం: మహిళలను సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని అంగన్‌వాడీ, ఏఎన్ఎంలు, సచివాలయ సిబ్బందికి కమిషనర్ ఆర్.శ్రీరాములనాయుడు సూచించారు. నగరంలోని ఇప్పిలివీధిలో 15వ నంబర్ సచివాలయంలో మహిళల ఆరోగ్యం పట్ల సిబ్బంది తీసుకుంటున్న చర్యలు, నమోదు చేస్తున్న సర్వే వివరాలను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఐదేళ్ల పిల్లల బరువు వివరాలను తెలుసుకోవాలన్నారు. విటమిన్, ఐరన్ టాబ్లెట్స్ వాడుతున్నదీ, లేనిదీ ఆరా తీయాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

సిరిమాను చెట్టుకు ప్రత్యేక పూజలు

నెల్లిమర్ల: పైడితల్లి అమ్మవారి సిరిమాను చెట్టుకు పూజలు చేసేందుకు భక్తుల తాకిడి రోజురోజుకూ పెరుగుతోంది. జరజాపుపేటలో గుర్తించిన చెట్టును పైడితల్లి ఆలయ ఈఓ సుధారాణి, పూజారి బంటుపల్లి వెంకటరావు బుధవారం దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం చెట్టును విజయనగరం తరలించే సమయంలో చేయాల్సిన ఏర్పాట్లపై కమిటీ సభ్యులతో చర్చించారు.

కమిటీ ఏర్పాటు...

సిరిమాను చెట్టు వద్ద ఆదివారం జరగనున్న మహాఅన్నప్రసాద వితరణ కార్యక్రమానికి సంబంధించి గ్రామ పెద్దలంతా కమిటీ ఏర్పాటు చేసి విరాళాలు సేకరించారు. కార్యక్రమంలో నగర పంచాయతీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, నాగవంశ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మద్దిల వాసు, గ్రామ పెద్దలు అవనాపు సత్యనారాయణ, మద్దిల శ్రీను, నారాయణ మూర్తి, కిల్లంపల్లి రామారావు, నల్లిశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

మత్స్య వైద్యుల సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రామారావు



డాక్టర్ రామారావు

విజయనగరం ఫోర్ట్: మత్స్య వైద్యుల సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా విజయనగరానికి చెందిన డాక్టర్ పీఎస్‌వీ రామారావు ఎన్నికయ్యారు. విశాఖపట్నంలో ఈ నెల 6,7,8 తేదీల్లో జరిగిన మత్స్య వైద్యుల 32వ వార్షిక సదస్సులో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.